నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
nipuna
Every Wednesday Free Suppliment
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
25 డిసెంబర్ 2024
పేజీలు 8

నమస్తే మిత్రమా!
నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే
పత్రికలకు చందాదారులు కావాలనుకొంటున్నారా?
ఈ కింది నంబర్‌కి మిస్డ్‌కాల్ ఇవ్వండి
96725 33434
మరిన్ని వివరాలకు ఈ కింది నంబర్లను సంప్రదించండి.
86396 99985
86396 99986

# డిగ్రీతో ఎస్‌బీఐలో కొలువులు



**మొత్తం ఖాళీలు 13,735**

డిగ్రీ ఉత్తీర్ణులై మంచి జాబ్ కోసం ఎదురుచూస్తున్నారా? ఉన్న రాష్ట్రంలో చక్కటి బ్యాంక్ జాబ్ చేయాలనుకుంటున్నారా? మంచి జీతభత్యాలు, ప్రత్యేక అలవెన్సులతో కూడిన జాబ్స్ కోసం చూస్తున్నవారికి ఇదొక చక్కటి అవకాశం. అదే ఇటీవల ఎస్‌బీఐ విడుదల చేసిన క్లర్క్ పోస్టుల నోటిఫికేషన్. ఆ వివరాలు సంక్షిప్తంగా...

SBI

కేశవపంతుల వేంకటేశ్వరశర్మ

### ఎస్‌బీఐ

- స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దేశంలో అతిపెద్ద ప్రభుత్వ బ్యాంక్. దీనిలో ప్రస్తుతం క్లర్క్ (జూనియర్ అసోసియేట్స్) కేడర్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

**మొత్తం ఖాళీలు:** 13,735

- వీటిలో హైదరాబాద్ సర్కిల్‌లో- 342, ఏపీలో- 50 ఖాళీలు ఉన్నాయి.
- **పోస్టులు:** జూనియర్ అసోసియేట్స్ (కస్టమర్ సపోర్ట్ అండ్ సేల్స్)
- పే స్కేల్: ప్రారంభ వేతనం రూ. 26,370/-

### ఎవరు అర్హులు?

- 2024, డిసెంబర్ 31 నాటికి ఏదైనా సబ్జెక్టులో డిగ్రీ ఉత్తీర్ణులైనవారు.

**వయస్సు:** 2024, ఏప్రిల్ 1 నాటికి 20-28 ఏండ్ల లోపు ఉండాలి. అంటే 1996, ఏప్రిల్ 2 నుంచి 2004, ఏప్రిల్ 1 మధ్య జన్మించినవారు.

**నోట్:** ఎస్సీ, ఎస్టీలకు ఐదేండ్లు, ఓబీసీలకు మూడేండ్లు, పీడబ్ల్యూడీలకు పదేండ్లు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది. ఎస్‌బీఐ ట్రెయిన్డ్ అప్రెంటిస్‌కు కూడా వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.

### ఎంపిక విధానం

- ఆన్‌లైన్‌లో నిర్వహించే ప్రిలిమినరీ, మెయిన్ ఎగ్జామ్ ద్వారా ఎంపిక చేస్తారు.

**ఫేజ్-1 (ప్రిలిమినరీ ఎగ్జామ్)**

- ఇంగ్లిష్ లాంగ్వేజ్ నుంచి 30 ప్రశ్నలు- 20 మార్కులు
- న్యూమరికల్ ఎబిలిటీ నుంచి 35 ప్రశ్నలు- 35 మార్కులు
- రీజనింగ్ ఎబిలిటీ నుంచి 35 ప్రశ్నలు- 35 మార్కులకు ప్రశ్నలు ఇస్తారు
- మొత్తం 100 ప్రశ్నలు- 100 మార్కులు.
- పరీక్ష కాలవ్యవధి - 60 నిమిషాలు
- పరీక్షలో నెగెటివ్ మార్కింగ్ విధానం ఉంది. ప్రతి తప్పు జవాబుకు 1/4 మార్కులు కోత విధిస్తారు.
- ప్రిలిమినరీలో వచ్చిన మార్కుల ఆధారంగా పోస్టుల సంఖ్యకు 10 రెట్ల మందిని మెయిన్ ఎగ్జామ్‌కు ఎంపిక చేస్తారు.

### ఫేజ్-2 (మెయిన్ ఎగ్జామినేషన్)

- మొత్తం 190 ప్రశ్నలు- 200 మార్కులకు పరీక్ష నిర్వహిస్తారు
- పరీక్షలో జనరల్ ఫైనాన్షియల్ అవేర్‌నెస్, జనరల్ ఇంగ్లిష్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, రీజనింగ్ ఎబిలిటీ అండ్ కంప్యూటర్ ఆప్టిట్యూడ్ నుంచి ప్రశ్నలు ఇస్తారు.
- పరీక్ష కాలవ్యవధి రెండు గంటల నలభై నిమిషాలు.

**నోట్:** మెయిన్ ఎగ్జామ్‌లో అర్హత సాధించిన వారికి లోకల్ లాంగ్వేజ్ టెస్ట్‌ను నిర్వహిస్తారు. దీనిలో అర్హత సాధించిన వారిని మాత్రమే తుది ఎంపిక చేస్తారు.

### ముఖ్యతేదీలు

- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జనవరి 7
- **ప్రిలిమినరీ ఎగ్జామ్ తేదీ:** ఫిబ్రవరిలో నిర్వహిస్తారు
- **రాష్ట్రంలో పరీక్ష కేంద్రాలు:** హైదరాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం
- **మెయిన్ పరీక్షలు:** మార్చి/ఏప్రిల్‌లో నిర్వహిస్తారు.
- **పరీక్ష ఫీజు:** జనరల్, ఓబీసీలకు, ఈడబ్ల్యూఎస్‌లకు రూ.750/-
- ఎస్సీ, ఎస్టీ, పీడబ్ల్యూడీ అభ్యర్థులకు ఫీజు లేదు
- **వెబ్‌సైట్:** //bank.sbi/web/careers/current-openings